# రమ్యభారతి

సాహిత్య త్రైమాసపత్రిక

ఫిబ్రవరి - ఏప్రిల్ 2015 వెల.రూ.10/-

ప్రపంచ భాషగా తెలుగు

సాహిత్యం, సమాజం - యువత



❊ 'రమ్యభారతి' 12వ జన్మదిన సంచిక ❊

# రమ్యభారతి
సాహిత్య త్రైమాసపత్రిక

సంపాదకుడు :
**చలపాక ప్రకాష్**

గౌరవ సంపాదకులు :
**సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

గౌరవ సలహాదారులు:
**వేములు హజరత్తయ్యగుప్త**

సంవత్సర చందా : రూ.**40/-** | జీవిత చందా. రూ.1000/-

సంపుటి: 12 సంచిక: 1
ఫిబ్రవరి -ఏప్రిల్ 2015



రచనలు పంపవలసిన చిరునామా :
సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,
పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,
విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975
Email: ramyabharati_quarterly@yahoo.co.in


## విషయసూచిక...


మీతో ఓ నిముషం ................ సంపాదకీయం ....................................4

మంచి కథకు ఎప్పుడూ ఆదరణ ....................................... 5

కొలబద్ద (కథ) ....................... ....................................10

సమీక్ష ....................................శీర్షిక ....................................13

కొత్త ఆవిష్కరణలు .........................శీర్షిక ....................................17

సభలు-పుస్తకావిష్కరణలు ....................................18

తరువు- తలారి (కథ) ....................................19

అభిరుచి .............................. శీర్షిక ....................................23

నివాళి (కవిత) ....................................25

కోరిక .............. (కథ) ....................................26

లేఖాభారతి (శీర్షిక) .................................... 29

తెలుగుభాష కళ్ళు లాంటిది (వార్తావ్యాసం) ....................................30

గగనమెక్కిన మరో 'కవితా' ధృవతార! ....................................34

సాహిత్య వార్తలు ....................................37

నేను సైతం ............కవితాశీర్షిక ....................................38

వలువులు- విలువలు (కవిత) ....................................39


ముఖచిత్రం:

3వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ప్రసంగిస్తున్న సినీనటుడు బ్రహ్మానందం

# మీతో ఓ నిమిషం...

**ఈ** సంచికతో రమ్యభారతి 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ శుభ సందర్భంలో మా పాఠకులకు, చిత్రకారులకు, రచయితలకు, ప్రకటనకర్తలకు, మాకు సహకరించే ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాము.

❁ ❁ ❁

కుటిల రాజకీయ నాయకులలాగే... ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడుతున్న పత్రికలు, ప్రసార మాధ్యమాలు కూడా రెండు ప్రాంతా ప్రజల్ని కలపవలసింది పోయి, తమ ఆర్థికాభివృద్ధి కోసం వాళ్ళ మధ్య విభజించి దోచుకునే తీరులో ప్రవర్తించడం చాలా విచారకరం.

తెలుగు పత్రికారంగంలో తమకంటూ ప్రత్యేకత కలిగి, వామపక్ష భావజాలంతో వెలువడుతున్న రెండు పత్రికలు కేవలం తెలుగు రాష్ట్రం రెండుగా చీలిపోయిన పరిస్థితికి తగ్గట్టు తమ పత్రికల, బుక్ హౌస్ పేర్లుతోసహా మార్చుకొవడం అన్నది రెండు ప్రాంతాల ప్రజల మధ్య దూరాన్ని మరింత పెంచడమే అవుతుంది గాని మరొకటి కాదు. పత్రికలలో ఇప్పటికే జిల్లా, సిటీఎడిషన్లు వచ్చాక ఒక జిల్లా వార్తలు మరొక జిల్లాకు, మరో నగరం వార్తలు మరొక నగరానికి తెలిసే అవకాశాలు లేకుండా పోయాయి. అంతెందుకు, కొన్ని ప్రముఖ పత్రికలు ఒక నగరంలోని ఒకొక్క పేటకు ఒకొక్క పేజీ కేటాయించటం వల్ల ఒక నగరంలోని విషయాలే మరో పేటకు తెలిసే అవకాశం లేకుండా పోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇలా విడిపోయిన రెండు ప్రాంతాల తెలుగువారి విషయాలు, ఒక పత్రిక రెండు ప్రాంతాలకు రెండు ప్రాంతాలుకు తగ్గట్టు పేర్లతో వెలువడడం వల్ల రెండు ప్రాంతాలలో ప్రజలకు అక్కడున్న మరో ప్రాంత విశేషాలు తెలిసే అవకాశమే లేకుండా పోతోంది.

ఇక పత్రికలే ఇలా వున్నాయా అంటే, టి.వీ ఛానెల్స్ కూడా ఇలా ధ్వంద నీతిని ప్రదర్శించటమూ చూడవచ్చు. తెలుగు రాష్ట్రం రెండుగా చీలిపోయిన వెంటనే కొన్ని కమర్షియల్ ఛానెల్స్ ఒకొక్క ప్రాంతానికి ఒకక్క ఛానెల్‌ను విడివిడిగా నిర్వహించటమూ చూడవచ్చు. అంటే వీళ్ళంతా ఆ ప్రాంతాల యొక్క వీక్‌నెస్‌ని క్యాష్ చేసుకొనే బాపతుగా కనిపిస్తుంది తప్పించి మరొక ప్రయోజనం కనిపించటం లేదు. ఏమాటకామాట, కొన్ని పత్రికలు, ఛానెల్స్ మాత్రం ఇటువంటి వాటి జోలికి వెళ్ళకుండా ఎప్పటిలాగే తమ ఛానెల్స్ నిర్వహిస్తూనే రెండు ప్రాంతాల వార్తల్ని సవివరంగా, సమాన స్థాయిలో చూపిస్తూ, రెండు ప్రాంతాల తెలుగు ప్రజల్ని కలిపుంచుతున్నారు. ఈ తేడాల్ని ప్రజలు, ప్రచురణ, ప్రసార మాధ్యమాలు గ్రహించి మసులుకోవలసిన జాగ్రత్త ఎంతైనా వుంది.

- చలపాక ప్రకాష్

**వార్త: ఏప్రిల్ 10 నుండి 19 వరకు విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో 'విశాఖ బుక్ ఫెస్టివల్-2015' జరిగింది.**

# మంచి కథకు ఎప్పుడూ ఆదరణ

## 7వ జాతీయస్థాయి సోమేపల్లి సాహితీ పురస్కార ప్రదానోత్సవ సభలో వక్తలు



"రమ్యభారతి" సాహిత్య త్రైమాసపత్రిక ఆధ్వర్యంలో 7వ జాతీయస్థాయి చిన్న కథల పోటీల్లో విజేతలకు 'సోమేపల్లి సాహితీ పురస్కారాలు" విజయవాడ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఫిబ్రవరి 1 ఉదయం సాహితీ ప్రియులు, ప్రముఖుల మధ్య శోభాయమానంగా నిర్వహించారు.

పత్రిక నిర్వహకులు చలపాక ప్రకాష్ తొలుత మాట్లాడుతూ "గత 6 సంవత్సరాలుగా రచయితలను ప్రోత్సహించటంతో పాటు, సమాజానికి మంచి రచనలు అందించాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్నామని, తొలిరోజులలో 45 కథలు మాత్రమే వచ్చాయని, ఈరోజు 138కి చేరాయని వివరించారు.

సభకు అధ్యక్షులుగా కృష్ణాజిల్లా రచయితల సంఘం కార్యదర్శి డా॥ జి.వి.పూర్ణచంద్ మాట్లాడుతూ "రచయిత, విమర్శకుడు కన్నా కార్యకర్త పాత్ర శ్లాఘనీయమని, సాహితీ సంస్థలు, నిర్వహకులు లేకపోతే ఉద్యమస్థాయిలో రచనలు ఆశించిన మేరకు రావుఅని, పెద్ద పత్రికలలో ముద్రణకన్నా చిన్న పత్రికలలో ముద్రణ జరగడం ఎంతో ప్రోత్సాహాన్నిస్తుందన్నారు. రమ్యభారతి సంపాదకులు చలపాక ప్రకాష్ ఒక కార్యకర్తగా, నిర్వహకునిగా, సంపాదకునిగా వెన్నుదన్నుగా నిలిచి ముందుకు సాగుతున్నందుకు అభినందనలు తెలిపారు. వీరి సాహిత్య కృషి అనన్య సామాన్యంగా వర్ణించారు. నాకేం చేశారు అనేదానికన్నా మనం ఏం చేశాం? అనే ప్రశ్న వేసుకోవాలి. 6 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కథల పోటీలలో రచయితలను గమనించినట్లైతే లబ్ధప్రతిష్టులైన వారితోపాటు ఔత్సాహిక రచయితలకు చోటు దక్కగా, రెట్టింపు సంఖ్యలో

**వార్త : ఏప్రిల్ 23న విజయవాడలో 'విశాలాంధ్ర బుక్ హౌస్' నూతన భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.**

రచయితలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. సంస్థలు ఫరిడవిల్లాలంటే, కొంతమంది వ్యక్తులు ముందుకువచ్చి మంచి పనికి ప్రశంస, ప్రోత్సాహం, సహాయం మూడు ఉన్నప్పుడే కొనసాగడం సాధ్యమని వీర్ని మనఃస్ఫూర్తిగా అభినందిస్తూ.. ఇలాంటి సభల ద్వారా రచయితలు రీఛార్జ్ అవుతారని" సభలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు.

పురస్కార ప్రదాతగా విచ్చేసిన పురస్కార వ్యవస్థాపకులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ "తన తండ్రి స్మృత్యార్థం హనుమంతరావు పేరిట ఈ పురస్కారాలు ఏర్పాటు చేయాలనే సంకల్పం, తనకు సాహిత్యంపై అభిమానం వల్ల, చలపాక ప్రకాష్ సూచనల మేరకు చిన్న కథల పోటీలు పెట్టాలనే ఆలోచనతో సాగుతున్నామని, తొలిరోజులలో పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారు న్యాయనిర్ణేతగా వ్యవహరించారని, మొదటినుంచి నిష్పక్షపాతంగా రచయితలు పేరు లేకుండా, కథా శైలి, ఉత్తమమైనదా లేదా అని ఎంతో బాధ్యతతో న్యాయనిర్ణయం జరుగుతుందని, సభ కార్యక్రమాలు నిర్వహిస్తున్న చలపాక ప్రకాష్ గారికి, విచ్చేసిన రచయితలకు, విజేతలకు, సాహితీ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన కథారచయిత, రేడియో ప్రయోక్త మాడుగుల రామకృష్ణ మాట్లాడుతూ "ఏ కథ అయినా ఎక్కువసార్లు గుర్తుకువచ్చి చిరస్థాయిగా నిలిచిపోతుందో ఆ కథ మంచి కథ అవుతుందన్నారు. ప్రస్తుత రోజులలో పుస్తకాలు చదివే తీరికలేని యువకులు ఎంతోమంది పోటీలలో పాల్గొంటున్నారని, చిన్న కథలను ప్రోత్సహిస్తున్న సంస్థలకు, ముఖ్యంగా రమ్యభారతి యాజమాన్యానికి, ప్రోత్సాహకులకు మనసారా అభినందనలు తెలిపారు. 138 కథలు రెండుసార్లు చదివానని, చాలా మంచి కథలు గుండెకు స్పృశించేవి ఎక్కువగా ఉన్నాయని, కొన్ని కథలైతే గుండె కవటాలు తెరుచుకొని దూరే కథలున్నాయని, బహుమతి పొందిన కథల గొప్పతనాన్ని, శైలిని సభకు తెలియచేసారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు న్యాయాన్ని కలిగించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు" తెలిపారు.



సోమేపల్లి కథల పోటీలో ప్రథమస్థాయి పురస్కార గ్రహీత సి.కృష్ణ కుమారి శాస్త్రిని సత్కరిస్తున్న డా॥ జి.వి. పూర్ణచంద్, ముంజులూరి కృష్ణ కుమారి, మాడుగుల రామకృష్ణ, సోమేపల్లి వెంకట సుబ్బయ్య.

**వార్త : మే 13న కృష్ణాజిల్లా ఉయ్యూరులో 'సరస భారతి' ఆధ్వర్యంలో గబ్బిట దుర్గాప్రసాద్ రచన "దర్శనీయ ఆంజనేయ దేవాలయాలు" ఆవిష్కరణ జరిగింది.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharati+February+April+2015**

*  *  *